
# ప్రజా జ్యోతి కథనానికి స్పందన

- స్పందించిన ఆర్అండ్‌బి అధికారులు,
- మహమ్మద్‌లాల్ అహ్మద్, బషీర్ భాయ్,కృషి,
- సాహసం చేసి ద్విచక్ర వాహనాలను పంపిన ఇంతియాజ్,ఆరిఫ్,అఖిల్, అంజాద్, నందు,శ్రీకాంత్,



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 9, అక్టోబర్ 2025
www.prajajyothinews.com




- స్థానిక సమరంలో సర్పంచ్ అభ్యర్థులు కరువు,
- జోరు తగ్గినా బీజేపీ...? గ్రామాల్లో గాలి తీసిన రాజకీయ చిత్రం,
- డ్పీటిసి,ఎంపీపీ,ఎంపీటీసీ పోటీ లేక బలాదూర్...?

## స్థానిక సంస్థల ఎన్నికలలో తగ్గిన

# 'కమలం' కాంతి



ధారూర్ అక్టోబర్ 08(ప్రజా జ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికల సమరం మొదలైనా...దేశంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. ముఖ్యమంత్రి పీఠం లక్ష్యంగా భారీ ప్రకటనలు,ఎన్నికల ప్రచారాలతో హోరెత్తించిన కమలదళం... సాక్షాత్తూ క్షేత్రస్థాయి బలం కొలమానమైన ఈ ఎన్నికల్లో మాత్రం పూర్తిగా జోష్ కోల్పోయింది. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారాలని ఉవ్విళ్లూరిన బీజేపీకి...గ్రామ పంచాయతీ నుంచి జెడ్పీటీసీ,ఎంపీపీ ,జడ్పీ,వరకు అభ్యర్థులను నిలబెట్టేందుకు అభ్యర్థులు లేక గ్రాఫ్ దారుణంగా పడిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

– అభ్యర్థులు కరువు,ఎక్కడ వినిపించని బీజేపీ పేరు...?

అనేక గ్రామాల్లో సర్పంచ్,వార్డు సభ్యుల పదవులకు కనీసం పార్టీ మద్దతుతో అభ్యర్థులను నిలబెట్టే పరిస్థితి కూడా బీజేపీకి లేకుండా పోయింది.కీలకమైన ఎన్నికల ప్రచారంలోనూ ఎక్కడా 'కమలం' పేరు వినిపించడం లేదు.రాష్ట్ర నాయకత్వం స్థానిక ఎన్నికలను పూర్తిగా విస్మరించిందా...?లేక అభ్యర్థులను దించలేని నిస్సహాయ స్థితిలో ఉందా...?

9 లో..

## న్యాయమూర్తి గవాయ్ పై దాడి దేశంలోని దళితులందరి పై దాడి..

- ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ



7 లో..

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై

# రెవెన్యూ అధికారులు కొరడా

-మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

- 5 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం

- ప్రభుత్వ భూమి ఆక్రమించే నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు- గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



4 లో..

# ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మను దర్శించుకున్న రవీందర్ యాదవ్

**- కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగింది**
**- విశ్వనగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే**
**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం**
**- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనుక దుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి యువ నేత రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకుంటాము అని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా రూపు రేఖలు మార్చిన కేటీఆర్ ను కుట్ర పూరితంగా ఇబ్బందులు పెట్టేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను వంచించేలా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందన్నారు. బీసీలు కాంగ్రెస్ పార్టీని తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి అని వెల్లడించారు.

# మతపరమైన విశ్వాసాలను రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించడం తగదు.... రామిడి రాంరెడ్డి



**బాలాపూర్ అక్టోబర్ 8. (ప్రజా జ్యోతి)** మతపరమైన విశ్వాసాలను రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించడం తగదని బడంగ్ పేట్ బిఆర్ఎస్ ఇంచార్జి రామిడి రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యగిరి ఎల్లమ్మ సాక్షిగా అసత్య ప్రచారాలకు తావు లేదనీ. బిజెపి పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు పి. సబితా ఇంద్రారెడ్డి మతపరమైన సమానతకు కట్టుబడి ఉన్న నిక్కసైనా నాయకురాలన్నారు. ఏ మతానికి అన్యాయం జరగకుండా సబ్బంద అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే నిస్వార్థ నాయకురాలన్నారు. నియోజక వర్గంలో దేవాలయాల అభివృద్ధికి ఆమె విశేషంగా కృషి చేసిన విషయలను వారు గుర్తు చేశారు. దేవతాల గుట్టలో 45 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ,కేసీ తండాలో 40 అడుగుల పరమేశ్వరుడి విగ్రహాలతో పాటు 8 ప్రధాన పురాతన దేవాలయాల అభివృద్ధి కొరకు కోట్లు రూపాయల నిధుల ను మంజూరు చేయించి అభివృద్ధిలో ముందుకు పోతుందన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసునని రాజకీయ లబ్ధి కోసం చేసే అసత్య ప్రచారాల పై ప్రజలకు అవగాహన ఉందన్నారు. అసత్య ప్రచారం పై, ప్రజలే తగిన సమాధానం ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు సుర్ణ గంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సతీష్**
**- చేవెళ్లలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సిఐ**



**చేవెళ్ల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):** రోడ్లపై ఆటోలు నడిపే ప్రతి ఆటో డ్రైవర్ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సతీష్ సూచించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో చేవెళ్ల బస్టాండ్ లో ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సతీష్ ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ సతీష్ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఆటోలను ఆటో డ్రైవర్లు ఇష్ట రాజ్యంగా రోడ్లపై ఆటోలను నిలపరాదని, ట్రాఫిక్ పోలీసులు సూచించిన అడ్డాలలోనే నిలపాలన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ వాహన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడంతో పాటు, యూనిఫాం తప్పకుండా ధరించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని యెడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కాగ్నిజెంట్ హైదరాబాద్ క్యాంపస్‌ను సందర్శించిన ఆస్టన్ మార్టిన్ అరాంకో

**- ఫార్ములా వన్ టీమ్ డ్రైవర్ లాన్స్ స్ట్రోల్**



**శేరిలింగంపల్లి: 08 (ప్రజాజ్యోతి):** కాగ్నిజెంట్ సంస్థ ఈ రోజు ఆస్టన్ మార్టిన్ అరాంకో ఫార్ములా వన్ టీమ్ డ్రైవర్ 'లాన్స్ స్ట్రోల్' డ్రైవర్ అంబాసడర్ 'పెడ్రో డే లా రోసా'ను తన హైదరాబాద్ జీఏఆర్ క్యాంపస్‌లో ఆతిథ్యమిచ్చింది. ఈ సందర్భన 'సెలబ్రేటింగ్ కాగ్నిజెంట్'అనే ఆరు నెలలపాటు జరిగే క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాల శ్రేణిలో భాగం. ఇది కాగ్నిజెంట్ సహచరులను ఒకచోట చేర్చి, సంయుక్త విలువలు, విజయాలను జరుపుకోవడానికి ఉద్దేశించబడింది. రోజంతా జరిగిన కార్యక్రమాల్లో భాగంగా, లాన్స్, పెడ్రో కాగ్నిజెంట్ నాయకత్వ బృందాన్ని కలుసుకుని, వందలాది సహచరులతో మమేకమయ్యారు. వారు కాగ్నిజెంట్ యొక్క డిజిటల్ నైపుణ్యం, ఎలా టీమ్ ఇన్నోవేషన్‌ను ముందుకు తీసుకెళ్తుందో, ముఖ్యంగా 2026లో క్రీడలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయి తదితర విషయాల గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. హైదరాబాద్‌లోని కాగ్నిజెంట్ కార్యాలయాలను సందర్శించడం, టీమ్ సభ్యులను కలుసుకోవడం ఆనందంగా అనిపించింది. కాగ్నిజెంట్ యొక్క సాంకేతికత మరియు సేవల గురించి ప్రత్యక్షంగా వినడం విలువైన అనుభవం. మేము కలుసుకున్న ప్రతివారి ఆతిథ్యం ఎంతో హృదయపూర్వకంగా అనిపించింది,అని లాన్స్ స్ట్రోల్ అన్నారు. లాన్స్‌తో బుధవారం గడపడం మా సహచరులకు గర్వకారణం,ఆస్టన్ మార్టిన్ అరాంకో ఫార్ములా వన్ టీమ్ భవిష్యత్తును మలచడంలో మేము సాధించిన ప్రగతిని గుర్తుచేసే అద్భుత క్షణం అని రాజేష్ వారియర్, ప్రెసిడెంట్ గ్లోబల్ ఆపరేషన్స్ మరియు చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్, కాగ్నిజెంట్ ఇండియా అన్నారు.

# ఆపదల సమయంలో స్పందించాల్సిన అంశాలపై అవగాహన



**మేడ్చల్, అక్టోబర్ 8(ప్రజా జ్యోతి):** ఆపదలు, విపత్తుల సమయంలో మానసిక రోగులకు ప్రాథమిక చికిత్స ఎలా అందించాలని అంశంపై మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో కార్యశాల నిర్వహించారు. సైక్రియాటి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రభ చికిత్స కు సంబంధించిన పలు అంశాలను వైద్య విద్యార్థులకు వివరించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఇటీవల కామారెడ్డి లో సంభవించిన భారీ వరదల సమయంలో మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా స్థానికంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని విషయమై ఎంబిఎంఎస్ కు చెందిన పీజీ విద్యార్థిని డాక్టర్ స్ఫూర్తి కేసు స్టడీ రూపంలో వివరించారు. అనంతరం పోస్టర్, ఉపన్యాస పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రిన్సిపల్ డాక్టర్ దేవేంద్ర సింగ్ నేగి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కే శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సైలేంద్ర, డాక్టర్ అనురాగ్ శ్రీవాత్సవ, డాక్టర్ ఈనాక్షి, డాక్టర్ మృదుల తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమింగ్ మోసగాళ్లను అరెస్టు చేసిన పోలీసులు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్‌లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ యొక్కసి ఆర్. నంబర్.: 2473/2025 యు/ఎస్ ఇసి: 2(37), 318(4), 336(3), 338, 340(2) ఆర్/డబ్ల్యులు 3(5) బి ఎన్ ఎస్, సెక్షన్. 66–సి, 66–డి ఐ టి యాక్ట్, 2000%–%2008 లో నకిలీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మోసం చేసినందుకు (05) ఆన్‌లైన్ గేమింగ్ మోసగాళ్ల అరెస్టు. సైబరాబాద్‌లోని ఎస్ ఓ టి తో కలిసి సైబరాబాద్‌లోని సైబర్ క్రైమ్ పోలీసులు సైబర్ ముఠాకు బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులను సరఫరా చేయడం ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ మోసాలకు పాల్పడిన (05) మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ ముఠా అవాస్తవ లాభాలను చూపిస్తూ నకిలీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అమాయక బాధితులను మోసగించి పెద్ద మొత్తంలో డబ్బును వసూలు చేసింది. అరెస్టయిన నిందితులు 1) దొప్పలపూడి నవీన్ కుమార్, 2) వంకాద్రి సందీప్ కుమార్, 3) చింతలపాటి పృథ్వీ రామరాజు, 4) చింతలపాటి పవన్ వెంకట నాగ భరద్వాజ్, మరియు 5) మామిడిశెట్టి రామాంజనేయులు. నిందితులు టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా కార్యకలాపాలు నిర్వహించారు, మోసపూరిత లావాదేవీల కోసం 120కి పైగా బ్యాంకు ఖాతాలను సరఫరా చేశారు. వారు సత్యనారాయణ వర్మ అనే వ్యక్తి ద్వారా నియమించబడ్డారు మరియు సుపాగో వెబ్‌సైట్‌లో హోస్ట్ చేయబడిన గేమింగ్ పోర్టల్ డాడ్జ్ బుక్777 ద్వారా నిధులను నిర్వహించేవారు. మొత్తం లావాదేవీలు ఇంకా గుర్తించబడలేదు. ఇప్పటివరకు ఈ ఖాతాలలో సుమారు ?14,00,000/- మొత్తాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. జప్తు చేయబడిన ఆస్తి 02 ల్యాప్‌టాప్‌లు, 30 మొబైల్‌లు, 32 చెక్ పుస్తకాలు, 23 ఏటీఎం కార్డులు, 48 సిమ్ కార్డులు. పౌరులు ఓటిపి లు, పిన్‌లు లేదా బ్యాంక్ వివరాలను పంచుకోవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ మరియు గేమింగ్ యాప్‌లను నివారించాలని సూచించారు. ఈ కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ పీఎస్‌లోని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. విజయ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ ఏసీపీ ఎ. రవీంద్రరెడ్డి దగ్గరి పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**మేడ్చల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం గ్రామంలో రూ. 9 లక్షల నిధులతో సాంక్షన్ అయినటువంటి సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంకు నుండి మెరీనో పరిశ్రమ వరకు వేసే సీసీ రోడ్డు పనులకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు రాజ బొల్లారం పాషా, గ్రామ మాజీ వార్డు సభ్యుడు రెడ్డిపల్లి వెంకటేష్ టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు.

# కార్పోరేటర్ జగన్ దృష్టికి ఆర్జీకే సమస్యలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి)** జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో నెలకొన్న సమస్యలను నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం అధ్యక్షులు అంజయ్య ధర్మారపు, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి కాలనీ నాయకులతో కలిసి బుధవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చాలకాలంగా కాలనీలో ప్రధానంగా నెలకొన్న నీటి సమస్య, డ్రైనేజీ, విద్యుత్, పార్కుల అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల గురించి జగన్ కి వివరించారు. ఈ భేటీలో కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు సలహాలు – సూచనలు, భవిష్యత్ కార్యచరణ,ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా జగన్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తీరును చూసి కార్పొరేటర్ జగన్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి పట్ల కార్పొరేటర్ చూపిస్తున్న ఆసక్తి, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న తీరుకు గాను కాలనీ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరశురాం, ఏడుకొండలు, బాన్సాడ. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశ్వర్లకు శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్ ను కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపి రెడ్డి నగర్ నాయకులు రమేష్ యాదవ్, అక్కిరెడ్డి, మాయ బాలనర్సయ్య, వెంకటేష్ మేస్త్రి, రమణ చారి తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై కార్పోరేటర్ కు వినతి పత్రం అందజేసిన నేతాజీ నగర్ కాలనీవాసులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** నేతాజీ నగర్ కాలనీలో పలు సమస్యలపై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు శానిటేషన్ సిబ్బంది కొరత వల్ల కాలనీలో పలు ప్రదేశాల్లో చెత్త చెదారం పేర్కొంది. వీధిలైట్లు డ్రైనేజీ ఔట్లెట్ లేక మురుగునీరు కాలనీలో నిలబడి దుర్వాసన వస్తుంది. దీని వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలోని సమస్యలపై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని అన్నారు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. కాలనీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్, సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు, జోషి రాఘవేంద్ర శర్మ, చిట్టెమ్మలాల్ రెడ్డి, జయ రెడ్డి, రాధా రాణి రెడ్డి, అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందించారు. కాలనీలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కరణ పరిష్కరించాలని విన్నవించుకున్నారు. కాలనీలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'ఫిక్కీహీల్-2025' వార్షిక ఆరోగ్య సదస్సు

## -25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీ




**హైదరాబాద్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** ఇండియన్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య(ఫిక్కీ) ఆధ్వర్యంలో నిర్వహించే వార్షిక ఆరోగ్య సదస్సు 'ఫిక్కీ హీల్–2025' బుధవారం న్యూఢిల్లీలోని ఫెడరేషన్ హౌస్‌లో ప్రారంభమైనట్లు ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీ చైర్, మహాజన్ ఇమేజింగ్, ల్యాబ్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ హర్ష్ మహాజన్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీ 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా 'కేర్–25' డిఫైనింగ్ మూమెంట్స్ ఇన్ హెల్త్‌కేర్' అనే థీమ్‌తో సదస్సు నిర్వహిస్తున్నాట్లు చెప్పారు. ఫిక్కీ హీల్–2025 చైర్మన్, ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీ కో–చైర్, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్(కేర్, కిమ్స్ హెల్త్, ఎవర్ కేర్) గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా కీలక ప్రసంగంతో ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమం భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగం చేసిన అభివృద్ధి ప్రయాణాన్ని గుర్తు చేస్తూ 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాన్ని చేరుకునే మార్గాన్ని చూపిస్తుందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో 400 మందికి పైగా ప్రతినిధులు, 80 మందికి పైగా వక్తలు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో ప్రముఖ విధాన నిర్ణేతలు, ఆరోగ్య రంగ నాయకులు, ఆవిష్కర్తలు, అంతర్జాతీయ నిపుణులు ఉన్నాట్లు పేర్కొన్నారు. తదుపరి సెషన్లలో 'ది టార్చ్ బేరర్స్–ప్రస్తుత శక్తి కేంద్రాలు, 'ది విజనరీస్ ఆఫ్ టుమారో–ఆరోగ్య సంరక్షణలో నూతన మార్గదర్శకులు' గురించి చర్చించినట్లు తెలిపారు. సందర్భంగా ఫిక్కీ కొత్త రీసెర్చ్ పత్రాలను విడుదల చేసిందన్నారు. ఈ ప్లీనరీ సెషన్‌లో భారత్‌లోని ప్రముఖ హెల్త్‌కేర్ నేతలు డా. ప్రతాప్ సి. రెడ్డి(అపోలో హాస్పిటల్స్), డా. నరేష్ ట్రెహాన్(మేదాంత), డా. అరవింద్ లాల్(డాక్టర్ లాల్ పాత్‌ల్యాబ్స్), డా. ఆజాద్ మూపెన్(ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్), డా. ఎం. ఐ. సహదుల్లా(కిమ్స్), డా. సింఘాల్(మారెంగో ఆసియా హాస్పిటల్స్), డా. ధర్మిందర్ నాగర్(పారాస్ హెల్త్), అలీషా మూపెన్(ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్), డా. షుచిన్ బజాజ్(ఉజాలా సిగ్నస్ హెల్త్‌కేర్ సర్వీసెస్), తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు
- బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి
- శంషాబాద్ మండలం కవ్వగూడలో బాకీ కార్డుల నిరసన కార్యక్రమం
- పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి, పార్టీ నాయకులు







**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రజలు చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం కవ్వగుడ గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల బాకీ కార్డులు గ్రామంలో ప్రజలకు పంపిణీ చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను విస్మరించడం, ప్రజలను మభ్యపెట్టడం తీవ్రంగా ఖండించారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని అన్నారు. ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ ఉందో తెలిసేలా కాంగ్రెస్ బాకీ కార్డు లు ప్రతి గడపగడపకు ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గతంలో మోసపోతే గోస పడతామని ఎన్నికలకు ముందు కేసీఆర్ పదే పదే చెప్పారు, అదే ఇవాళ నిజమైందని కార్తీక్ రెడ్డి అన్నారు. మొదటి కేబినేట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారు. కానీ ఇప్పటి వరకు 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని విమర్శించారు. బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నేడు మాట దాటవేస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధును కూడా బంద్ చేస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు ఇలా అన్ని వర్గాల ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు, నాయకులు నీరటి దేవేందర్, నరేష్, కొనమొల్ల శ్రీనివాస్, దీపా మల్లేష్, పరమేశ్వరి, రాజేందర్ పదం రాములు, రమేష్, బాల్ రాజు గౌడ్, రాజశేఖర్ గౌడ్, చరణ్ శేఖర్, శ్రీశైలం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై

# రెవెన్యూ అధికారులు కొరడా

-మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

- 5 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం

- ప్రభుత్వ భూమి ఆక్రమించే నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు- గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి







**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ భూమి ఆక్రమించే నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడలోని సర్వేనెంబర్ 290 ప్రభుత్వ భూమిలో కొన్ని ఏళ్ల క్రితం అక్రమార్కులు 600 గజాల స్థలంలో 6 అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు గత మూడు నెలల క్రితం గండిపేట రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు నోటీసులు ఇచ్చిన అక్రమార్కులు స్పందించకపోవడంతో,బుధవారం గండిపేట తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో రెవిన్ ఇన్స్పెక్టర్ రెవెన్యూ సిబ్బంది భారీ పోలీస్ బందోబస్తు మధ్య 600 గజాల స్థలంలో నిర్మించిన ఆరు అక్రమ నిర్మాణాలను జెసిబి లతో నేలమట్టం చేశారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారుల స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ స్థలం విలువ 5 కోట్లు ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఈ సందర్భంగా గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఎవరు ఆక్రమించిన అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకొని కూల్చివేయడం జరుగుతుందన్నారు. కూల్చివేసిన స్థానంలో మరోసారి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గండిపేట రెవెన్యూ పరిధిలో ప్రభుత్వస్థాలలో ఎవరు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఆరేళ్ల తర్వాత పిజెటిఎయుకు ఆర్టీసీ బస్సులు పునఃప్రారంభం

### బస్సులో ప్రయాణించిన పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం, కళాశాల, వివిధ కేంద్ర పరిశోధన సంస్థలలో పనిచేసే బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు ఈ సంస్థలని సందర్శించే రైతులతోపాటు సమీప కాలనీలు ప్రేమావతిపేట, బుద్వేల్ తదితర ప్రాంతాల ప్రజలకి 60 ఏళ్లుగా అందుబాటులో ఉన్న ఆర్టీసీ బస్సులను 2019 నాటి వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు అర్ధాంతరంగా నిలిపివేశారు. దానితో నాటి నుంచి సిబ్బంది, విద్యార్థులు, రైతులు, ప్రజలు రవాణా పరంగా తీవ్ర అసౌకర్యానికి గురి అవుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో గత ఏడాది అక్టోబర్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. బస్సుల పునరుద్ధరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నాటి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ దృష్టికి తీసుకొచ్చారు, లేఖలు రాశారు. వైస్ ఛాన్సలర్ వినతికి స్పందించిన ఆర్టీసీ అధికారులు గత ఆరు నెలలుగా ట్రాఫిక్ సర్వే నిర్వహించారు. దసరా కానుకగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బస్సులు పునః ప్రారంభించనున్నట్లుగా ఆర్టీసీ అక్టోబర్ 1వ తేదీన అధికారిక సమాచారాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులకు అందించింది. ఆమేరకు బుధవారం రాజేంద్రనగర్ లోని కళాశాల వద్ద బస్సు సర్వీసులను పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య,ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్ లు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ, ఆర్టీసీ ఉన్నత అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సర్వీసుల్ని ప్రారంభించినందుకు ఆర్టీసీ నాటి విసి, ఎండి సజ్జనార్ కి అలాగే ఆర్టీసీ విసి,ఎండి గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి నాగిరెడ్డి కి వైస్ ఛాన్సలర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత కొన్నేళ్లుగా బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన కార్యాలయాలకు, కళాశాలకి రావాల్సి వచ్చేదని జానయ్య అన్నారు. ఈ బస్సు సౌకర్యం పునః ప్రారంభం వల్ల 80 శాతం ఉన్న మహిళ విద్యార్థులు, మహిళా సిబ్బందికి మహాలక్ష్మి పథకం ప్రయోజనాలు పొందే అవకాశం కలిగిందని జానయ్య హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కళాశాలలు, పరిశోధన సంస్థలకు కూడా సమీప ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్సలర్ జానయ్య ఆర్టీసీ విసి,ఎండి నాగిరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. తద్వారా రైతులు, విద్యార్థులు, సిబ్బంది ఆయా కళాశాలలు, పరిశోధన సంస్థలకి వచ్చి వెళ్లడానికి సౌకర్యంగా ఉంటుందని జానయ్య వివరించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పంతొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జి. రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న కన్న, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షం నీరు ఇండ్లలోకి రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగుపరచాలి

### -మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** వర్షం నీరు ఇండ్లలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని శాంతి నగర్, వాసవి కాలనీలో మొన్న కురిసిన ఆకాల వర్షానికి ఇళ్లలో వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని బుధవారం జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో కలిసి కాలనీలో మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించి ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షం పడ్డప్పుడల్లా కాలనీలో ప్రజలు ఎంతో ఇబ్బందులు గురవుతున్నారని, కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను త్వరగా పునరుద్ధరించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దగ్గర ఉండి వర్షపు నీటిని హైడ్రా సిబ్బంది,మాన్సూన్ సిబ్బందికి మళ్లించే విధంగా పలు సూచనలు సలహాలు చేశారు. అదే విధంగా అవసరమైతే హైడ్రా సిబ్బంది తో వేగ వంతంగా వర్షపు నీటిని తొలగించే విధంగా పనులను వేగ వంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారని కార్పొరేటర్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏవి నరసింహా మూర్తి,హారీష్, నాయకులు మన్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి, రఘు, మహమ్మద్ షకీల్, మజర్, అడికే శివ, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దిండిగల పురుషోత్తం జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా దిండిగల పురుషోత్తం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కార్యాలయంలో పురుషోత్తం కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, కోఆర్డినేటర్ సురేందర్ నాయుడు, రవీందర్ రెడ్డి, బాగయ్య, కర్ణాకర్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటు చోర్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**




**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :**ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిపిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఏఐసిసి అగ్రనాయకత్వం ఇచ్చిన ఓట్ చోర్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కల్పించే ఉద్దేశంతో బుధవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జిలతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని తద్వార ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి అన్నారు. పార్టీ పెద్ద ఎత్తున తీసుకున్న ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. ఇందుకు నాయకులు, కార్యకర్తలు గట్టిగా కృషి చేసి మన మీద అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

## జగద్గిరిగుట్ట నూతన సిఐ వెంకటేశ్వర్లు కు చంద్రారెడ్డి శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :**జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ను బుధవారం సాయంత్రం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, అధ్యక్షుడు ఆడెపు ప్రభాకర్, నాయకులు శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న కొత్తకుర్మ శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి. శివధర్ రెడ్డిని బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ రాష్ట్ర నాయకులు( ఖమ్మం జిల్లా ఇన్చార్జి )కొత్తకుర్మ శివకుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలే కలాన్ గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ బి. శివధర్ రెడ్డి పోలీసు శాఖలో కీలక బాధ్యతలు చేపట్టడం రంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ గర్వకారణం అన్నారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం శివధర్ రెడ్డికే సొంతమన్నారు. తెలంగాణ రాష్ట్ర డిజిపిగా ఆయన బాధ్యతలు చేపట్టడంతో పట్నం గడ్డ పై ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు

# వడ్డెర సమాజం బలోపేతం కోసం కృషి చేస్తాం.

**-కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా దండుగుల స్వామి**

**- సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ గా పీట్ల శివకుమార్ నియామకం**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమాజ ఐక్యతను కాపాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకురావాలనే ఉద్దేశంతో సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దండుగుల స్వామిని కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా, పీట్ల శివకుమార్ను సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ గా నియమిస్తూ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన దండుగుల స్వామి మాట్లాడుతూ %–% "వడ్డెర సమాజానికి గౌరవం, ఆత్మగౌరవం తీసుకురావడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నానని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సభ్యుడి సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ బాధ్యతను నాకు నమ్మకంతో అప్పగించిన జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సోషల్ మీడియా ఇంచార్జ్గా నియమితులైన పీట్ల శివకుమార్ మాట్లాడుతూ ు "వడ్డెర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తేవడమే కాకుండా, సోషల్ మీడియా ద్వారా సమాజ ఐక్యతను పెంపొందించడమే తన లక్ష్యమని, వడ్డెర యువతలో అవగాహన, చైతన్యం పెంపొందించే దిశగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతామని తెలిపారు. జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ "వడ్డెర సమాజం రాష్ట్ర రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం పొందాలంటే యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో దండుగుల స్వామి, పీట్ల శివకుమార్ లాంటి చురుకైన నాయకులు బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వీరి నాయకత్వంలో వడ్డెర సమాజం మరింత బలోపేతం అవుతుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధి, సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం కోసం వడ్డెర సంఘం కృషి చేస్తున్న తరుణంలో ఈ నియామకాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయన్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలో వడ్డెర సమాజం ఒకే గొంతుతో ముందుకు సాగుతూ, తమ ఉనికిని రాష్ట్ర రాజకీయ పటంలో బలంగా ముద్రించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. వడ్డెర సంఘం నాయకులు, యువత సంఘం సభ్యులు దండుగుల స్వామి, పీట్ల శివకుమార్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** కార్మికులకు అన్యాయం జరుగుతే సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ ఇండస్ట్రీ ఏరియాలో "నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" లో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ కాంట్రాక్ట్ లో రాజ్ కుమార్, నవీన్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి నాసెన్స్ ల్యాబ్ కంపెనీ లో పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల పనిచేస్తున్న రాజ్ కుమార్, నవీన్, కంపెనీ ల్యాబ్ నుంచి మానేశారు. ఇద్దరు కార్మికులకి, ఒక్కనెల వేతనం మొత్తం 18000/–వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు మీనాక్షి సర్వీస్ కాంట్రాక్ట్ ర్ ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" కాంట్రాక్టర్ వద్దకు బయలుదేరి పలుమార్లు చర్చించి కార్మికులు, రాజ్ కుమార్, నవీన్, కి రావలసిన ఒక నెల వేత్తనం 18000/– రూపాయలు ఇప్పించాడు. కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి- శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం

**-శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం**

**- పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం,ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్**







**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం అన్నారు. భావి భారత పౌరులైన విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడంతోపాటు వారిని ట్రాఫిక్ విధులలో భాగస్వామ్యం చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్, ఎస్.ఐ రమేష్ ధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. అందులో భాగంగా ట్రాఫిక్ నియమాలైన ఎడమ చేతి వైపు నడవడం, హెల్మెట్ ధరించాలని, తల్లిదండ్రులను ప్రోత్సహించటం, త్రాగి వాహనాలు నడపొద్దని తల్లిదండ్రులకు చెప్పాలని, మైనర్లు వాహనాలు నడుపుద్దని తదితర అంశాలపై అవగాహన కల్పించి తదంతరం వారిని పెద్దషాపూర్ రోడ్డుపై విద్యార్థులకు ట్రాఫిక్ విధులపై అవగాహన కల్పిస్తూ వారితో ట్రాఫిక్ డ్యూటీ ఎలా ఆపాలి తర్వాత జీబ్రా క్రాసింగ్ మీద పాదాచార్యులు వెళ్తున్నప్పుడు వాహనాలు నిల్పటం అదేవిధంగా విహెచ్ఎఫ్ సెట్ వాడకం వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలను పై ట్యాబ్ ద్వారా ఫోటో తీసి చలాన్ జనరేట్ చేయటం లాంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిస్తే జైలు శిక్ష తప్పదు

**- శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్**

**- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో జైలు శిక్ష, జరిమానా విధించిన రాజేంద్రనగర్ కోర్టు**






**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన వారికి రాజేంద్రనగర్ కోర్టు జైలు, జరిమానా విధించింది. మొత్తం 24 కేసుల్లో మొత్తం జరిమానా 44,500 విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురు వ్యక్తులను 10వ స్పెషల్ కోర్టు రాజేంద్రనగర్ లో హాజరుపర్చగా వారికి జైలు శిక్ష, జరిమానా వేశారు. శంకర్ అనె వ్యక్తికి 2 రోజుల సాధారణ కారాగార శిక్ష, 2వేల జరిమానా, కృష్ణ అనే వ్యక్తికి 3 రోజుల సాధారణ కారాగార శిక్ష 2,500 జరిమానా, సురేష్ కుమార్ కు 3 రోజుల సాధారణ కారాగార శిక్ష, 2,500 జరిమానా విధించారు. చెన్నయ్య అనే వ్యక్తికి ఒక రోజు సామాజిక సేవ, 2,000, శ్రీనివాస్ అనే వ్యక్తికి ఒక రోజు సామాజిక సేవ 2 వేల జరిమానా, రామ్ మాణిక్ రెడ్డికి ఒక రోజు సామాజిక సేవ, 2000 జరిమానా, ఏడు మందికి డ్రంక్ అండ్ డ్రైవింగ్ కింద 16 వేల జరిమానా కోర్టు విధించింది. 9 కేసులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడంతో 13,500 విధించారు. ఇద్దరు మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడపడంతో కేసు నమోదు చేసి 2000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. టు వీలర్ నడిపేవారు తప్పనిసరిగా ఎలిమెంటు పెట్టుకోవాలన్నారు. కారులో సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అవవాహనం నడపాలన్నారు. ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాలు ఇచ్చిన వారిపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

# కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదు

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ**

**నియోజకవర్గ ప్రజలు రాజకీయ చైతన్యం గలవారు**

**పలు సమస్యల్ని కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చిన ప్రజలు**





**యాచారం, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** ఆర్థికంగా నిలదొక్కుకోలేని కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఏ ఒక్కటి కూడా నిర్వర్తించలేని పరిస్థితి ఉందని మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి స్థానిక బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడ్డ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నేటికీ 22 మాసాలు అవుతున్న రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఏ హామీని నెరవేర్చలేదని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలన్నీ ఏమయ్యాయి అని కాంగ్రెస్ నాయకులను స్తానిక ఎన్నికల్లో ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. హామీలు అమలు చేయాలని ప్రజలంతా గగ్గోలు పెడుతున్న.. ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రజలు హామీలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. మహిళలకు 2500, తులం బంగారం, స్కూటీలు, పింఛన్లు పెంచుతామని ఇలా అమలుకు సాధ్యం కానీ హామీలు ఎన్నో ప్రజలకు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందన్నారు. జాబితాలో వచ్చిన పేర్లను తొలగించి కాంగ్రెస్ పార్టీకి చెందిన తమ అనుచరులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని ప్రజలే స్వయంగా తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. రాజకీయ చైతన్యం కలిగిన నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కచ్చితంగా నిలదీస్తారని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత కెసిఆర్ దే అన్నారు. హామీ ఇచ్చి ఏ విషయంలో కూడా వెనుకడుగు వేయలేదన్నారు. గత ఎన్నికల్లో ఫార్మసిటీ కోసం సేకరించిన భూములన్ని తిరిగి ఇప్పిస్తామని నేటి ప్రభుత్వంలో ఉన్న ముఖ్య నేతలు ఎందరో ఇక్కడి ప్రజల్ని రైతులని మోసం చేశారని వారికి ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2500 ఎకరాల పట్టా భూములను రైతులకు ఇవ్వాలన్నారు. 300 ఎకరాలకు సన్నాహాలు జరిగాయని అంతలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ తో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తామని ఫ్యూచర్ సిటీ కోసం 30 వేల ఎకరాల భూసేకరణ చేస్తామని రైతుల్ని భయభ్రాంతులను చేస్తున్నారని అన్నారు. భూ సేకరణను సహించేది లేదన్నారు. గతంలో కేసీఆర్ ఆర్ఆర్ఆర్ లో బాగాసంగా ఎవరికి ఇబ్బందులు కలగొద్దన్న ఉద్దేశంతో సర్వే నిర్వహించారని అన్నారు. ఆనాడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా 20 శాతం మాత్రమే పట్టాదారుల భూములు కోల్పోయేవారని కానీ నేడు 80 శాతం పట్టాదారులు భూములు కోల్పోయే అవకాశం ఉందని కనుక సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలంతా అసహనంతో ఉన్నారని కెసిఆర్ సంక్షేమ పథకాలే బ్రహ్మాండంగా ఉన్నాయని మళ్లీ కెసిఆర్ సారు రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్, పాశ్చ భాష, మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాజీ సర్పంచులు హబీబుద్దీన్, రాజు నాయక్, మక్కపల్లి స్వరూప, నాయకులు కాజు, బొల్లంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత నేతలను కించపరిచి మాట్లాడితే ఉపేక్షించం:దళిత సేన



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)**
దళిత నేతలను కించపరుస్తూ, వక్రీకరించి మాట్లాడితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోబోమని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో కుంగుబాటు తప్పదని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పల్లెర్ల వెంకటేశం హెచ్చరించారు. బుధవారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ లు 42 శాతం రిజర్వేషన్ కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యంగా పోరాటం చేస్తేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కు చురకలు అంటించారు. ఆయన వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొంట బాబు, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తూముకుంట మున్సిపాలిటీలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషన్ రంగనాథ్

**- ఆక్రమణకు గురైన చెరువులను గుర్తించాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశం**





**శామీర్ పేట్, అక్టోబర్ 08. (ప్రజాజ్యోతి)** తూముకుంట మున్సిపల్ పరిధిలో అక్రమణకు గురైన చెరువులను బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. మున్సిపల్ పరిధిలోని దేవరయంజాల్, కండ్లకోయ సరిహద్దు వద్ద క్షేత్ర స్థాయి లో ఉన్న రోడ్డులను అధికారులతో కలిసి ఆయన ఆ పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దేవరయంజాల్ లోని నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను పరిశీలించి, ఆక్రమణకు గురైన నాళాల వెంటనే పునరుద్ధరణ వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తూముకుంట, దేవరంజల్, మందాయి పల్లి గొలుసుకట్టు చెరువులు, నాళాలు, విస్తీర్ణం పై పూర్తి వివరాలు అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పూర్తి వివరాలు వచ్చిన తర్వాత నాళాల పూర్తి వివరాలు వచ్చిన తర్వాత నాలాల పునరుద్ధరణ చేపడతామని స్థానికులకు తెలిపారు. కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ఎమ్ ఎన్ ఆర్ జ్యోతి, శామీర్ పేట తహసిల్దార్ యాదగిరి రెడ్డి,ఇరిగేషన్ %ూా. జు. జు % ప్రశాంత్,మున్సిపల్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# కురిసిన వర్షాలు ముంపుకు గురైన కాలనీలు

**-కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్. రెడ్డి డివిజన్ లో రాత్రి కురిసిన వర్షాలతో వినూత్న కాలనీ,గాంధీ నగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ, స్నేహమయి నగర్ కాలనీ, మరియు పరిసర కాలనీలో వర్షపు నీరు రోడ్లపై ముంపుకు గురైన నేపథ్యంలో బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం, జలమండలి విభాగం, హైడ్రా విభాగం అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అడవి ప్రాంతం నుంచి భారీ వరద రావడంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వివిధ కాలనీకుండా వరద నీరు ప్రవేశిస్తుందని అన్నారు. తద్వారా వినూత్న నగర్,గాంధీనగర్ సౌత్ అఖిలాండేశ్వరి కాలనీ స్నేహమే నగర్ పివిఆర్ కాలనీ రోడ్లపై నీరు చేరుతుందని అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ 15 రోజుల క్రితం ఈ ప్రాంతంలో పర్యటించి భారీ స్ట్రామ్ ఖవాటర్ డ్రైన్ నిర్మించుకునే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసి నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు మరియు తాత్కాలిక సహాయ చర్యలు కొనసాగుతున్నాయని హైడ్రా, జలమండలి, జిహెచ్ఎంసి సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఎక్కడ ముంపు మొదలైన వెంటనే సహాయక చర్యలు చేపడతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డి ఈ దామోదర్ రావు, జలమండలి జిడిఎం రాజగోపాల్, మేనేజర్ భవ్య, హైడ్రా మేనేజర్ రాజశేఖర్, జిహెచ్ఎంసి విభాగం ఏఈ కార్తీక్ మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసి బస్సు చార్జీల పెంపు వెనక్కితీసుకోవాలి



**సికింద్రాబాద్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** ఆర్టీసి బస్సు ఛార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను తగ్గించే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడతామని ఆయన పేర్కొన్నారు. చార్జీల పెంపును నిరసిస్తు ఈనెల 9న నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులలో ఆర్టీసి క్రాస్ రోడ్ లోని బస్ భవన్ కు చేరుకొని వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నవంబర్ 2న నిర్వహించే అల్ సోల్స్ డే కు ఎమ్మెల్యేను నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆయనను బన్సీలాల్ పేట డివిజన్ బోయగూడలోని క్యాథలిక్ గ్రేవ్ యార్డ్ కు చెందిన ఫాథర్ ఎం ఆరోగ్యం,అధ్యక్షుడు జయరాజ్,అలెక్స్, సాలోమన్,రాజన్,జెరాల్డ్ డిసిల్వా లు కలిసి ఆహ్వానించారు. పవిత్ర ఆత్మల దినం సందర్భంగా ప్రార్ధనలు చేసేందుకు క్రైస్తవులు పెద్ద సంఖ్యలో వస్తారని,అందుకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లకు చొరవ తీసుకోవాలని వారు కోరారు.

# బాలుడిని కబళించిన ప్రకృతి వైపరీత్యం

## - పిడుగు పడడంతో ఏడవ తరగతి బాలుడు మృతి



**యాచారం, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** ప్రకృతి వైపరీత్యం ఓ బాలుడిని కబళించింది. పిడుగు పడడంతో ఓ 12 ఏళ్ల బాలుడు మృత్యువాత పడ్డాడు. మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం కురిసిన ఈదురు గాలుల వర్షానికి ఒక్కసారిగా భారీగా ఉరుములు, మెరుపులతో పిడుగు పడడంతో గ్రామానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న జోగు మనిష్ అక్కడికక్కడే మృతిచెందాడు. సాయంత్రం బడి వదలడంతో ఇంటికి చేరుకున్న మనీష్.. అదే సమయంలో మూత్ర విసర్జన కోసం మనీష్ తన ఇంటికి సమీపంలోనున్న పొలంలోనికి వెళ్ళాడు. అంతలోనే ఒక్కసారిగా పిడుగు పడటంతో మనీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మనీష్ మృతితో కుటుంబంలో రోదనలు మిన్నంటగా శోఖ సంద్రమయ్యారు. అటు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఎన్నికల దృష్ట్యాపోలింగ్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

## - ఎంపీడీవో విజయలక్ష్మి



**మోమిన్ పేట్అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి )** 2025 ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రా లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సూచించారు బుధవారం మోమిన్ పేట్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలకు జిపిఓ లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాలలో ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను సరిచూసుకోవాలని అన్నారు పోలింగ్ కేంద్రాలలో కరెంటు ఫర్నిచర్ నీటి వసతి సౌకర్యాలు కల్పించే బాధ్యత కార్యదర్శులపై ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## న్యాయమూర్తి గవాయ్ పై దాడి

# దేశంలోని దళితులందరిపై దాడి..

## - ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ



**సికింద్రాబాద్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన దాడిని కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. బుదవారం బోయినపల్లిలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంఘటనను పోలీసు శాఖ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. 10రోజుల పాటు జిల్లా,మండల కేంద్రాల్లో వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దాడి చేసిన వ్యక్తి వెనుక ఎవరైనా ఉండి దాడి చేయించారా అనే కోణంలో లోతైన పరిశీలన జరగాలని డిమాండ్ చేసారు. గవాయ్ పై జరిగిన దాడి దేశంలో ఉండే దళితులందరిపై జరిగిన దాడిగా భావిస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఈ దాడి జరిగిందని,అంతేకాకుండా దేశానికి వెన్నుముక లాంటి న్యాయ వ్యవస్థపై దాడిగా భావిస్తున్నాం అని అన్నారు. దళితుల రక్షణకు,ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రస్తుత న్యాయవ్యవస్థలో రాజ్యాంగంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. సుప్రీం కోర్టులో ఉండే న్యాయమూర్తులు ఏకతాటిపై నిలబడి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోదీ ఈ దాడి ఘటనపై వెంటనే స్పందించి సీజేతో మాట్లాడారని, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో కమిటీ ఏర్పాటు చేసి కేంద్రానికి నివేదిక అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టివి నరసింహ మాదిగ,ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కంటోన్మెంట్ ఇన్చార్జి ఇటిక శ్రీకిషన్ మాదిగ, హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజిత్ వాల్మీకి, జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ,ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివ మాదిగ,దుప్పల అనిల్,దావు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు..

# అల్వాల్ టిమ్స్ ఆసుపత్రిలో వైద్యసేవలు త్వరలో అందుబాటులోకి

## - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** అల్వాల్ టిమ్స్ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సేవలు ప్రజలకు త్వరలో అందుబాటులోకి వస్తాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ,ఆర్ అండ్ బి సంయుక్తంగా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న సంబంధిత శాఖల అధికారులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే పనులు ఎలా జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో పర్యటించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా అధికారులతో ఆయన మాట్లాడుతు అత్యవసర సమయాలలో వైద్యం కోసం పేద మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రికి వచ్చినప్పుడు ఆందోళన లేకుండా వారికి ఎక్కడెక్కడ ఎలాంటి సేవలు అందుబాటులో ఉంటాయో వెంటనే తెలిసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి కావడానికి ఏరకమైన సహాయ సహకారాలు అవసరమైనా అందిస్తానని అధికారులకు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ల దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇన్ని వసతులతో ఇంత మంచి హాస్పటల్ ఏర్పాటు కావడం ఆనందంగా ఉందని, 1000పడకలు అందుబాటులోకి రానున్నాయని,అంతేకాకుండా న్యూరాలజీ,ట్రామాకేర్,క్యాన్సర్,ఆర్థోపెడిక్ తదితర 19విభాగాల వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని,మెడికల్ కాలేజీ కూడా 23విభాగాలతో టీచింగ్ హాస్పిటల్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. మెరుగైన వసతులతో అతి తొందరలోనే నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవం చేసి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ కూడా ఇందులో విలీనం అయినందున ఇక్కడి టీచింగ్ హాస్పిటల్ కూడా ఏర్పాటు చేస్తున్నారని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్,వైస్ ఛైర్మన్ లు కదిర్వన్,యువజన కాంగ్రెస్ నాయకులు అరవింద్,వేణుగోపాల్ రెడ్డి,రామ్,బాలరాజు,హయత్ తదితరులు పాల్గొన్నారు.



# రెండో భార్యను చున్నితో గొంతు నులిమి చంపిన భర్త







**చేవెళ్ల అక్టోబర్ 09(ప్రజా జ్యోతి):** రెండో భార్యను భర్త చున్నీతో గొంతు నులిమి హత్య చేసిన సంఘటన చేవెళ్ల మండలం ఆలూరు అనుబంధం గ్రామమైన వెంకన్నగూడ గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకన్న గూడ గ్రామానికి చెందిన వాన రాసి జంగయ్య వయసు 33 నగరంలో ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు భార్యలు. రెండవ భార్య రజిత(30)తో గత రెండేళ్లుగా మనస్పర్ధలున్నాయి. సోమవారం ఉదయం మాట్లాడుకుందామని ఆమెను నగరం నుంచి వెంకన్నగూడ గ్రామానికి తీసుకువచ్చాడు. గ్రామ పెద్దల సమక్షంలో సయోధ్య కొరకు ప్రయత్నించగా విఫలమైంది. సాయంత్రం ఇద్దరు దంపతులు కలిసి గ్రామ సమీపంలో మద్యం సేవించారు. తదనంతరం రజితను చున్నీతో మెడకు బిగించి ఉరివేశాడు. చావలేదనుకుని సిమెంట్ కడ్డీతో మోది అతికిరాతకంగా హత్య చేశాడు. తర్వాత ఫొటోలు, వీడియోలు తీసి మొదటి భార్యకు షేర్ చేశాడు. రెండవ భార్య రజితను తానే హత్య చేశానని చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. హత్యకు గల కారణాలు ఏంటని పోలీసులు విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం జంగయ్య పోలీసుల అదుపులో ఉన్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు.

# సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - మోమిన్ పేట సిఐ జి వెంకట్

**మోమిన్ పేట్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి )**సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోమిన్పేట సిఐ జి వెంకట్ అన్నారు ఆయన మాట్లాడుతూ...నవాబ్ పేట్ గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులు సైబర్ మోసాలకు గురైనట్లు ఫిర్యాదులు చేసారు. బాధితులు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో "ఇన్వెస్ట్ చేస్తే అధిక లాభాలు వస్తాయి" అనే ప్రకటనను చూసి నమ్మి ఆన్‌లైన్ ద్వారా మొత్తం రూ. 6 లక్షలు పెట్టుబడి పెట్టగా, డబ్బు తిరిగి రాక మోసానికి గురైనట్లు తెలిసింది. అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కూడా ఒక గేమింగ్ అప్లికేషన్ ద్వారా "ఇన్వెస్ట్ చేస్తే డబ్బు వస్తుంది" అనే నమ్మకంతో పెద్ద మొత్తంలో నష్టపోయాడు. ఈ ఘటనలపై తక్షణ చర్యలు తీసుకుని, ఫిర్యాదులను సైబర్ క్రైమ్ అధికారులకు 1930 హెల్ప్‌లైన్ ద్వారా పంపించారు. తద్వారా బాధితుల డబ్బు నిలిపివేయడానికి అవసరమైన చర్యలు ప్రారంభమయ్యాయి అని ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది అన్నారుసోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి యాప్‌లలో తెలియని వ్యక్తులు లేదా అనుమానాస్పద వెబ్‌సైట్ల ద్వారా పెట్టుబడులు పెట్టవద్దు. 'తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు' అనే వాగ్దానాలకు లోబడకండి. ఇలాంటి మోసపూరిత లింకులు ద్వారా వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ఇవ్వడం వలన ఆర్థిక నష్టం కలగవచ్చు అని ప్రజలు ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవలసిందిగా, అలాగే మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంఈఓ వెంకట్



**దోమ అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి ) :** మండల విద్యాధికారి వెంకట్ మండలం లోని బ్రాహ్మణ్ పల్లి పాఠశాలలను సందర్శించి పాఠశాలల ఎంరోల్మెంట్,పాఠ్య పుస్తకాలు,ఎండిఎం మెస్సేజ్,టీచర్,స్టూడెంట్స్ ఎఫ్ఆర్ఎస్ రోజువారిగా పంపడం ఎండిఎం మెనూ ఫాల్లో చేయడం,వంట పరికరాలు క్లీన్ చేయడం,సీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలి,టిఎల్ఎం తో విద్య బోధన చెయ్యడం,విద్యార్థుల నోట్ బుక్ లో రోజు వారీ కార్యక్రమాలు,లైబ్రరీ బుక్స్ , తదితర అంశాలు గురించి ఉపాధ్యాయులకు వివరించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది,పాఠశాలలో మధ్యాహ్నం భోజనం రుచికరమైన విధంగా చేయాలని మధ్యాహ్నం భోజన కార్మికులతో మాట్లడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు రఘువీర్,రేణుక,కాంప్లెక్స్ సిఆర్పీ రెడ్యానాయక్,ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన

- స్పందించిన ఆర్అండ్ బి అధికారులు,
- మహమ్మద్ లాల్ అహ్మద్, బషీర్ భాయ్,కృషి,
- సాహసం చేసి ద్విచక్ర వాహనాలను పంపిన ఇంతియాజ్,ఆరిఫ్,అఖిల్, అంజాద్, నందు, శ్రీకాంత్,





**ధారూర్ అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)** కోట్ పల్లి ప్రాజెక్ట్ తెగిన తాత్కాలిక వంతెన వాహనదారుల అవస్థలు పట్టించుకోని ఆర్అండ్ బి అధికారులు అనే శీర్షికతో ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురణ కావడంతో వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ లాల్ మహమ్మద్ ఆర్అండ్ బి అధికారుల దృష్టికి తీసుకుపోయరు. కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు పై రాళ్లు మట్టి ఇసుక వేసి రాకపోకలు పున ప్రారంభించారు. దీంతో రాకపోకలు పున ప్రారంభించడానికి సహకరించినందుకు ఆర్ అండ్ బి అధికారులకు మహమ్మద్ లాల్ మహమ్మద్ ను వివిధ గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు. ద్విచక్ర వాహనాలను అటు నుండి ఇటు వైపుకు ఇటు నుండి అటువైపుకు పంపించిన యువకులను వాహనదారులు అభినందించారు. తాత్కాలిక వంతెన ఉపయోగంలోకి సాయంత్రం తీసుకురావడంతో రావడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ద్విచక్ర వాహనదారులను సహాయం చేసి ఇంతియాజ్,ఆరిఫ్, అఖిల్,అంజద్,నందు, శ్రీకాంత్,యువకులను నాగసముందర్ గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు యువ నాయకులు ప్రజలు అభినందిస్తున్నారు.


ప్రజాజ్యోతి
08 Oct 2025 - Page 7

తెగిన తాత్కాలిక వంతెన వాహనదారుల అవస్థలు.

- పట్టించుకోని ఆర్అండ్. బి అధికారులు.
- అవస్థలు పడుతున్న జనం మండల కేంద్రానికి రాకపోకలు బంద్.
- పేరుకే సర్వేలు ప్రకటనలు...?
- పట్టించుకొనే వారె కరువు.

# మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు తరలించవద్దు

### కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి కొడంగల్ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో మెమొరండం అందజేత



**కొడంగల్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి న్యూస్:** అప్పాయి పల్లిలో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాల, పాత కోడంగల్ లోని సమీకృత గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని ఇక్కడే ఉండే విధంగా చూడాలని కొడంగల్ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని కోరారు, బుధవారం కోడంగల్ లోని కాడ కార్యాలయంలో కోడంగల్ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి మెమోరండం అందించారు, ఈ సందర్భంగా మెడికల్ కళాశాలను తరలించకుండా చూడాలని ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కోరినట్లు తెలిపారు, మెడికల్ కళాశాల తరలిస్తున్నట్లు నాకు సమాచారం లేదని అక్కడక్కడ పత్రికల్లో చూసినట్లు చెప్పారన్నారు, మెడికల్ కళాశాలను ఇక్కడి నుండి తరలించవద్దని ఈ ప్రాంత విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని కోరినట్లు తెలిపారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హక్. కృష్ణ కుమార్. ఎప్. నరసింహులు. నర్సింగ్. కరుణాకర్. ఆశప్ప. నర్సిములు. నాగప్ప. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత

**మోమిన్ పేట్ అక్టోబర్ 8( ప్రజాజ్యోతి )**జడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ జారీకి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ,ఎన్నికల అధికారులతో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత జెడ్ పిటి సి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాకు సంబంధించి మొదటి విడతన ఈ నెల 9 న 11, జడ్పిటిసిలు,115 ఎంపీటీసీలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని , పునఃచరణ శిక్షణ కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియకు తాము సిద్ధంగా ఉన్నామని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని, అలాగే నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం ఎం పి డి ఓ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నామినేషన్ ల ప్రక్రియ పై పలు సూచనలు చేశారు..నామినేషన్ ల స్వీకరణ లో ఎ ఒక్క అప్లికేషన్ కూడ రిజెక్టు కాకుండా చూసుకోవాలని, నియమ నిబంధనలు పాటించాలని, ఎలాంటి సమస్య లు ఏర్పడ కుండా జాగ్రత్త లు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా నామినేషన్ ల స్వీకరణ పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, తాండూ?



## మైనర్ బాలికలకు వివాహము నిషేధించాలి ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



**మోమిన్ పేట్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** 18 సంవత్సరాలు నిండకుండా మైనర్ బాలికలకు వివాహము చేయకూడదని ఏఎస్ఐ పేర్కొన్నారు బుధవారం మోమిన్ పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో మైనర్ బాలికలకు వివాహ చేయకూడదనిఅవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా మైనర్ బాలికలకు వివాహం చేయకూడదని ఆయన అన్నారు 18 సంవత్సరాలు లోపు బాలికలకు పెళ్లి చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు తాగుడుకు గ్రామాలలో ఎవరు కూడా బానిసలు కావద్దని ఆయన అన్నారు గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసి మెలిసి ఉంది ఉండాలని ఆయన కోరారు ఈ 18 లోపు పిల్లకు బైకులు ఇవ్వకూడదని చెప్పడం జరిగింది బైక్ యజమాని పైన చర్యలు తీసుకు పడతాయని చెప్పారు గ్రామంలో అనేక మంచి విషయాలు చెప్పడం జరిగింది కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాజకీయాల్లో మార్పుకు యువతకు ముందుండాలి..


### -హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షులు సాయి గణేష్




**పరిగి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :**మన దేశంలో యువత శక్తిని చాలా రాజకీయ పార్టీలు తప్పుడు విధంగా వాడుతున్నాయని, ఎన్నికల సమయంలో యువతను సమావేశాలు ఏర్పాటు చేయడానికి, సభల్లో ముందుంచడానికి, పార్టీ బలాన్ని పెంచడానికి మాత్రమే ఉపయోగిస్తారని, కానీ నిజానికి, యువతలో స్ఫూర్తి, ఉత్సాహం, కొత్త ఆలోచనలు ఉంటే, వాటిని సమాజానికి, ప్రజలకు నిజమైన సేవ చేయడానికి ఉపయోగించాలని హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షులు సాయి గణేష్ అన్నారు. బుధవారం మీడియా తో సాయి గణేష్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో స్వతంత్రంగా, సానుకూల దిశలో రావాలని, కేవలం పదవులను పొందడం కోసం కాకుండా, నీతిమంత, సమర్థ నాయకత్వం, ప్రజల సంక్షేమం కోసం రాజకీయాల్లో అడుగుపెట్టాలని, యువ శక్తి సరిగా ఉపయోగిస్తే, అవినీతి, అప్రజాస్వామికత, నిర్లక్ష్యంతో కూడిన రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకురావచ్చని అన్నారు. సంఘంలో, గ్రామంలో, నగరంలో యువత ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, ప్రత్యక్షంగా పరిష్కారం కోసం ముందుకు వచ్చిరాజకీయాల్లో చురుకైన భాగస్వామ్యం అవ్వడం వలన వాళ్లను వాడుకునే ప్రయత్నాలను నిరోధిస్తూ వారి శక్తిని దేశ సమాజ అభివృద్ధికి అనుకూలంగా మార్చవచ్చని, రాజకీయాల్లో యువత రావడం, మార్పు తీసుకురావడం అవసరం అన్నారు. యువతే సమాజానికి, దేశానికి నిజమైన నాయకత్వాన్ని, కొత్త ఆలోచనలను అందించగలదని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో తగ్గిన 'కమలం' కాంతి,

## స్థానిక సమరంలో సర్పంచ్ అభ్యర్థులు కరువు,
## జోరు తగ్గినా బీజేపీ...?
## గ్రామాల్లో గాలి తీసిన రాజకీయ చిత్రం,
## జడ్పీటిసి,ఎంపీపీ,ఎంపీటీసీ పోటీ లేక బలాదూర్...?




**ధారూర్ అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల సమరం మొదలైనా...దేశంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. ముఖ్యమంత్రి పీఠం లక్ష్యంగా భారీ ప్రకటనలు,ఎన్నికల ప్రచారాలతో హోరెత్తించిన కమలదళం... సాక్షాత్తూ క్షేత్రస్థాయి బలం కొలమానమైన ఈ ఎన్నికల్లో మాత్రం పూర్తిగా జోష్ కోల్పోయింది. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారాలని ఉవ్విళ్లూరిన బీజేపీకి...గ్రామ పంచాయతీ నుంచి జెడ్పీటీసీ,ఎంపీపీ,జడ్పీ,వరకు అభ్యర్థులను నిలబెట్టేందుకు అభ్యర్థులు లేక గ్రాఫ్ దారుణంగా పడిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



**- అభ్యర్థులు కరువు,ఎక్కడ వినిపించని బీజేపీ పేరు...?**

అనేక గ్రామాల్లో సర్పంచ్,వార్డు సభ్యుల పదవులకు కనీసం పార్టీ మద్దతుతో అభ్యర్థులను నిలబెట్టే పరిస్థితి కూడా బీజేపీకి లేకుండా పోయింది.కీలకమైన ఎన్నికల ప్రచారంలోనూ ఎక్కడా 'కమలం' పేరు వినిపించడం లేదు.రాష్ట్ర నాయకత్వం స్థానిక ఎన్నికలను పూర్తిగా విస్మరించిందా...?లేక అభ్యర్థులను దించలేని నిస్సహాయ స్థితిలో ఉందా...? అనే అనుమానాలు బలపడుతున్నాయి.

**- జెడ్పీ పోటీ గల్లంతు...?**

గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంటే...జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీజేపీ వైఖరి మరీ నిరాశాపూరితంగా ఉంది.జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీకి దిగడానికి సైతం పార్టీకి అభ్యర్థులు లభించని పరిస్థితి. ఏర్పడిందని విమర్శలు వినిపిస్తున్నాయి.

జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఉన్న పార్టీ,స్థానికంగా ఇంతటి బలహీనతను ప్రదర్శించడం ప్రజల్లో పార్టీ శ్రేణుల్లోనే తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోంది.

**- తగ్గిన బీజేపీ గ్రాఫ్,కేవలం నినాదాలకే పరిమితమా...?**

గత లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహం,రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు పెంచుకున్న ధీమా...స్థానిక ఎన్నికలకు వచ్చేసరికి ఏమైపోయాయి...?ఎన్నికల్లో ఓడిపోతామనే భయమా...?లేక సంస్థాగత నిర్మాణం ఇంకా బలంగా లేకపోవడమా...?కారణమేదైనా, బీజేపీ గ్రాఫ్ గ్రామ స్థాయిలో అమాంతంగా పడిపోయిందనేది స్పష్టంగా తెలుస్తుంది.స్థానిక ఎన్నికలే ప్రజాభిప్రాయానికి అసలు కొలమానం.ఎక్కడ చూపిన నిర్లిప్తత,అభ్యర్థుల కరువు... రాష్ట్రంలో బీజేపీ కేవలం పదునైన ప్రకటనలు,నినాదాలకే పరిమితం అవుతోందని,క్షేత్రస్థాయిలో పునాది లేదనే విమర్శలకు మరింత బలాన్ని చేకూర్చుతోంది.బీజేపీ తన రాజకీయ విధానాన్ని మార్చుకోకపోతే,రాష్ట్ర రాజకీయాల్లో కేవలం ఉనికికే పరిమితమయ్యే ప్రమాదం లేకపోలేదు అని చెప్పవచ్చు.ఇక రానున్న ఎన్నికలే లక్ష్యం గా పెట్టుకొనుందా పార్టీ కి పూర్వవైభవం తెచ్చే యోచనలో ఉందా అనేది మునుముందు వేచి చూడాలి.

**- అభ్యర్థులను సిద్ధం చేసుకున్న కాంగ్రెస్, బిఅర్ఎస్,**

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బిఅర్ఎస్ పార్టీ ఇప్పటికే అభ్యర్థులను సిద్ధం చేసుకున్నట్లు గ్రామాలలో చర్చ కొనసాగుతుంది. గ్రామాలలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులపైనే చర్చ జరుగుతుంది.కానీ బిజెపి అభ్యర్థులు ఎవరు అనేది ప్రజలకు తెలియడం లేదు.

# కొడంగల్ మండల వ్యవసాయ అధికారిణి తులసి

**కొడంగల్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి న్యూస్ :** నానో యూరియాతో ప్రయోజనాలు ఉన్నాయని ఆకుపైనే పిచికారి చేయడంతో పత్ర హరితానికి చేరి వెంటనే పనిచేస్తుందని కోడంగల్ మండల వ్యవసాయ అధికారిణి తులసి అన్నారు, బుధవారం కోడంగల్ మండలంలోని రుద్రారం గ్రామములోని బొందెంపల్లి కిష్టప్ప రైతు పత్తి పంట పొలంలో నానో యూరియాతో పిచికారి చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నానో యూరియా పైరుకు పోషకాలు అందిస్తుందన్నారు, పత్తి, వరి పైర్లపై అధిక శాతం నానో యూరియా పిచికారికి అనువైన సమయం అన్నారు, సాంప్రదాయ యూరియాలో మొక్కకు 30 శాతానికి మించి చేరదన్నారు, నీటిలో, భూమిలో కలిసి కాలుష్యానికి కారణం అవుతుందన్నారు, నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుందని తక్కువ మోతాదులో ఎక్కువ పోషక ప్రభావం కలిపిస్తుందన్నారు, ఒక ఎకరానికి అర లీటర్ నానో యూరియా సరిపోతుందన్నారు, పంటలలో నత్రజని పోషణ 80 శాతం వరకు పెరుగుతుందన్నారు, నేలలో రసాయన యూరియా వాడకం తగ్గిపోవడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు, నేరుగా పత్ర హరితనికి చేరి వెంటనే పనిచేస్తుందన్నారు, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీపతి రెడ్డి. పావని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో పాముల కలకలం

## - పాఠశాల ఆవరణలో రెండు పాములను గుర్తించి, చంపేసిన స్థానికులు,
## - పాములకు ఆవాసంగా మారిన అక్కంపల్లి మండల పరిషత్ పాఠశాల,



**యాలాల్ అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)** యాలాల్ మండలం అక్కంపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాము లు ప్రత్యక్షం కావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భయ నాం దోళనలకు గుర య్యా రు. గుర్తించిన స్థానికులు రెండు పాములను చంపేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు గోపాల్ తెలిపిన వివరాల ప్రకారం. పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు 92 మంది విద్యార్థులతో పాఠశాల నడుస్తుంది. నేడు యధావిధిగా తరగతులు జరుగుతున్న సమయంలో ఐదవ తరగతి విద్యార్థులు పాములను చూసి ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. ఉపాధ్యాయులు స్థానికుల సహాయంతో మూడు పాము పిల్లలను కొట్టి చంపేశారు. మరో రెండు పాములు తరగతి గదిలోనే రంధ్రంలోకి వెళ్లాయని వారు తెలిపారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడం మరియు ఐదవ తరగతి గది వర్షానికి ఓ మూల శిథిలావస్థకు చేరింది. పాఠశాల పరిసరాలలో చెట్లు,పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో పాములు, తేళ్లు, విషపురుగులకు ఆవాసంగా మారాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ తోపాటు శిథిలావస్థకు చేరిన తరగతి గది మరమ్మతులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పాఠశాలను సందర్శించి వివరాలు తెలుసుకోవడం జరిగిందని ఎంఈఓ రమేష్ తెలిపారు. ఉదయం పాఠశాలకు వచ్చి కావలసిన మరమతులపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. అకాల వర్షాలు పడుతున్నందున విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



